# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 18-04-2026** **సమయం : 1.20 గంటలు**

# ముఖ్యాంశాలు

1. **భారతదేశ చరిత్రలో నిన్న ఒక బ్లాక్ డే అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.**

2. **వినికిడి లోపం ఉన్న వారికి అవసరమైన ఆధునిక వైద్యపరికరాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వై.సత్యకుమార్ తెలిపారు.**

3. **దేశ ప్రగతికి జనగణన ఎంతో కీలకమైనదని ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు.**

4. **కొండపల్లి కోటను పర్యాటక పరంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని శాసన సభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ చెప్పారు.**

==========================

భారతదేశ చరిత్రలో నిన్న ఒక బ్లాక్ డే అని ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు అన్నారు. చట్టసభల్లో మహిళలకి 33 శాతం రిజర్వేషన్ కల్పించే 131 వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయినందుకు నిరసనగా తూర్పు గోదావరి జిల్లా నిడదవోలులో ఈరోజు జరిగిన ర్యాలీలో చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.....

వాయిస్.. 25 సెకన్లు

---------------------------

చట్ట సభల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని బలోపేతం చేసే చారిత్రాత్మక అవకాశాన్ని ప్రతిపక్షాలు ఉద్దేశపూర్వకంగా అడ్డుకున్నాయని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకు వచ్చిన మహిళా రిజర్వేషన్ బిల్లు నిన్న పార్లమెంట్ లో వీగిపోవటంపై ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందించారు. చట్టసభల్లో మహిళలకు ప్రాతినిధ్యం పెంచే చారిత్రాత్మక అవకాశాన్ని విపక్షాలు కావాలనే అడ్డుకున్నాయి. దేశ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే, మహిళా సాధికారతకు బాటలు వేసే సంస్కరణలకు మద్దతు ఇచ్చే ఉద్దేశం విపక్షాలకు లేదని ఆయన ఎక్స్‌లో విమర్శించారు.

---------------------------

వినికిడి లోపం ఉన్న వారికి అవసరమైన ఆధునిక వైద్యపరికరాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని

రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వై. సత్యకుమార్ చెప్పారు. వినికిడి లోపం ఉన్న వారికి అవసరమైన బెరా, ఇంపిడెన్స్, ప్యూరోటోన్ ఆడియో మెట్రీ పరికరాలను జిల్లా, ప్రాంతీయ ఆసుపత్రుల్లో ప్రభుత్వం సమకూరుస్తోందని నిన్న విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. సుమారు 20 కోట్ల రూపాయల వ్యయంతో బెరా, ఇంపిడెన్స్, ప్యూరోటోన్ ఆడియో మెట్రీ పరికరాలను స్థానిక అవసరాలకు అనుగుణంగా అవసరమైన ఆసుపత్రుల్లో సమకూరుస్తున్నామని మంత్రి వివరించారు. సదరం కింద జరిగే వైకల్య నిర్ధారణ పరీక్షలకు ఈ పరికరాలు బాగా ఉపయోగపడనున్నాయని ఆయన అన్నారు.

---------------------------

రాజ్యసభ డిప్యూటీ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన హరివంశ్ నారాయణ్ సింగ్ కి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అభినందనలు తెలియజేశారు. ఈ మేరకు ఆయనకు ఒక లేఖ రాశారు. భారత రాష్ట్రపతి ద్వారా రాజ్యసభకు నామినేట్ కావడంతో పాటు, డిప్యూటీ చైర్మన్‌గా హరివంశ్ నారాయణ్ సింగ్ వరుసగా రెండోసారి బాధ్యతలు చేపట్టడం పట్ల అయ్యన్నపాత్రుడు సంతోషం వ్యక్తం చేశారు. హరివంశ్ నారాయణ్ సింగ్ నాయకత్వం, అనుభవం, పార్లమెంటరీ ప్రజాస్వామ్య విలువల పట్ల ఆయనకున్న నిబద్ధతకు ఈ ఎన్నిక ఒక నిదర్శనమని స్పీకర్ కొనియాడారు. భవిష్యత్తులోనూ ఆయన తన బాధ్యతలను విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షిస్తూ అయ్యన్నపాత్రుడు శుభాకాంక్షలు తెలిపారు.

---------------------------

హజ్ యాత్రకువెళ్లే హాజీలకు ఎంబార్కేషన్ పాయింట్ విజయవాడలోనే ఉండేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏర్పాటు చేసారని మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డీ ఫరూక్ చెప్పారు. కృష్ణాజిల్లా గన్నవరం నుంచి హజ్ యాత్రకు వెళ్లే హాజీలకు ఏర్పాటుచేసిన బస కేంద్రాల వద్ద నుండి పవిత్ర హజ్ యాత్రను మంత్రి ఎన్ ఎండి ఫారుక్ ఈరోజు ప్రారంభించారు. ఈరోజు 160 మంది హాజ్ యాత్రకు వెళ్తుండగా.. రేపు 177 మంది హజ్ యాత్రకు వెళ్లనున్నారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ......

వాయిస్.. 30 సెకన్లు

---------------------------

దేశ ప్రగతికి జనగణన ఎంతో కీలకమైనదని ఆంధ్రప్రదేశ్ దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆత్మకూరులో జనగణన కార్యక్రమంలో భాగంగా స్వీయ గణన ప్రక్రియలో ఆన్ లైన్ పోర్టల్ ద్వారా తన కుటుంబ వివరాలను మంత్రి నిన్న నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. దేశ అభివృద్ధి, ఆర్థిక సంస్కరణలు, పేదల అభ్యున్నతికి జనగణన కీలక మని చెప్పారు. దేశ అభివృద్ధికి ప్రణాళికలు, యువతకు ఉపాధి అవకాశాలు, పరిశ్రమల స్థాపనకు జనగణన వివరాలు దోహదపడుతాయని ఆయన స్పష్టం చేశారు.

-------------------------

ప్రపంచ వారసత్వ దినోత్సవం సందర్భంగా కొండపల్లి కోట అభివృద్ధి, పర్యాటకం, వారసత్వ సంపదను కాపాడేలా కార్యక్రమాలు చేపట్టినట్టు ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజక వర్గ శాసన సభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ చెప్పారు. రాజధాని ప్రాంతానికి సమీపంలో ఉండటంతో, కొండపల్లి కోటను ఒక ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం భావిస్తోందని ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్ లక్ష్మీ శా తో కలిసి ఆయన

ఈరోజు కొండపల్లి ట్రెక్కింగ్ ప్రారంభించారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కొండపల్లి బొమ్మల కళను కాపాడటం, హస్తకళాకారులకు అంతర్జాతీయ మార్కెట్ కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేశామని కృష్ణ ప్రసాద్ తెలుపుతూ ....

వాయిస్ ..25 సెకన్లు

---------------------------

రాజధాని రెండో విడత భూ సమీకరణకు భూములిచ్చిన రైతులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కౌలును ప్రకటించారు. రెండో విడత భూ సమీకరణపై రాజధాని రైతులతో ముఖ్యమంత్రి ఉండవల్లి లోని క్యాంపు కార్యాలయంలో నిన్న రాత్రి సమావేశం అయ్యారు. రాజధాని అమరావతి ప్రాంతాలైన తాడికొండ, పెదకూరపాడు నియోజకవర్గాలకు చెందిన 10 గ్రామాల రైతులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఎకరానికి 40 వేల రూపాయల చొప్పున పదేళ్లపాటు కౌలు చెల్లిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ సందర్భంగా వెల్లడించారు. కుటుంబానికి 1 లక్ష 50 వేల రూపాయల మేర వ్యవసాయ రుణ మాఫీకి కూడా ముఖ్యమంత్రి అంగీకారం తెలిపారు. ఏడాదికి 3 వేల రూపాయల చొప్పున కౌలు పెంచనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలిపారు.

---------------------------

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని భావాలను ఆకాశవాణి ద్వారా దేశ ప్రజలతో పంచుకునే "మన్ కీ బాత్" మనసులోని మాట కార్యక్రమం 133 వ సంచిక ఈనెల 26వ తేదీ ఆదివారం ప్రసారమవుతుంది. "మన్ కీ బాత్" కార్యక్రమానికి ప్రజలు తమ సూచనలు అందించాలని ప్రధానమంత్రి కోరారు. ప్రజలు తమ స్వర సందేశాలను 1800 11 7800 టోల్ ఫ్రీ నెంబర్‌కు, మై జి.ఓ.వి డాట్ ఇన్ వెబ్‌సైట్‌కు, నరేంద్రమోదీ యాప్‌కు ఈ నెల 24వ తేదీ వరకు పంపవచ్చు.

---------------------------

ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లో భాగంగా ఈరోజు బెంగళూరులోని ఎం. చిన్నస్వామి స్టేడియంలో ఈ మధ్యాహ్నం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ఢిల్లీ క్యాపిటల్స్‌తో తలపడనుంది. మరో మ్యాచ్‌లో, హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో ఈరోజు రాత్రి సన్‌రైజర్స్ హైదరాబాద్, చెన్నై సూపర్ కింగ్స్ ను ఢీకొంటుంది.

---------------------------

భూగర్భ జలాలను పెంపొందించడం, నీటి భద్రతను బలోపేతం చేయడం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జలధార-జలహారతి కార్యక్రమం చేపట్టిందని తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గం పేరూరు చెరువు వద్ద స్వర్ణ ఆంధ్ర -కార్యక్రమంలో భాగంగా జలధార జలహారతిలో స్థానిక శాసనసభ్యులు పులివర్తి నానితో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు.

=====================